నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు PAGES : 16


# గులాబీ జెండాకే ప్రజల మద్దతు



కుమార్‌పల్లి మార్కెట్లో ప్రచారం చేస్తున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

- ప్రతి ఇంటికీ రెండు సంక్షేమ పథకాలు
- ప్రజల సౌకర్యార్థమే ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- కుమార్‌పల్లి మార్కెట్‌లో విస్తృత ప్రచారం

6




2లో

- ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలు వర్ణనాతీతం
- చిరు వ్యాపారుల ఆర్థిక స్థితి విచ్ఛిన్నం
- ఇన్వర్టర్లు, జనరేటర్ల కొనుగోళ్లతో అప్పులపాలు
- కరెంటు లేక వ్యాపారం నడువక అష్టకష్టాలు
- అప్పుడు కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త
- సొంత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు తీర్చిన సీఎం కేసీఆర్
- పక్కా ప్రణాళికతో నిత్యం కరెంటు సరఫరా

# వెలుగు దివ్వెల తెలంగాణ

## తొమ్మిదిన్నరేళ్లుగా నిరంతర విద్యుత్ సరఫరా

## వ్యాపార, వాణిజ్య రంగాల్లో సుస్థిరత

తొమ్మిదిన్నరేళ్లుగా నిరంతర విద్యుత్ సరఫరాతో తెలంగాణ వెలిగిపోతున్నది. వ్యాపార, వాణిజ్య రంగాలు కుదురుకున్నాయి. ఫలితంగా మస్తుగా ఉపాధి దొరుకుతున్నది. పేదల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయి.. కానీ ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలు అంతా ఇంతా కాదు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కోతలే.. కోతలు.. విద్యుత్ లేక వ్యాపారాలు నడువక చిరు వ్యాపారులు అష్టకష్టాలు పడ్డారు. ఇన్వర్టర్లు, జనరేటర్ల కొనుగోళ్లతో అప్పులపాలయ్యారు. పాలకుల చేతకానితనంతో పరిశ్రమలకు పవర్ హాలీడేలు ప్రకటించేవారు. అప్పుడు కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త.. సొంత రాష్ట్రంలో ఇంతలా మార్పుకు సీఎం కేసీఆర్ ముందు చూపే కారణం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే పక్కా ప్రణాళికతో 24గంటల పాటు మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో అన్ని రంగాల్లో అభివృద్ధి ఉరకలు వేస్తున్నది.

- వరంగల్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



మడికొండ : ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్ చిత్రంలో మేయర్ గుండు సుధారాణి

# డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తా

- సమైక్య పాలనలో అనాలోచితంగా మడికొండ ఎగువన డంప్‌యార్డు ఏర్పాటు
- రూ.కోట్లు పెట్టి బీఫామ్ తెచ్చుకున్న కాంగ్రెస్ అభ్యర్థి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- 46, 64వ డివిజన్లలో ఇంటింటా ప్రచారం

14



చంద్రయ్యపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

# బీఆర్‌ఎస్‌తోనే అందరికీ న్యాయం

- కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆగం కావద్దు
- మూడు గంటల కరెంటు కావాలా.. 24 గంటల కరెంటు కావాలో ఆలోచించాలి
- రైతుల గోస తీర్చిన బీఆర్‌ఎస్‌ను గెలిపించండి
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- గీసుగొండ మండలంలో ఎన్నికల ప్రచారం

16



పోచమ్మమైదాన్ : నవయుగ కాలనీలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

# మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి

- బీజేపీని నమ్మితే మోసపోతం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే గోస పడుతం : ఎమ్మెల్యే నన్నపునేని
- తూర్పులో ఇంటింటా ప్రచారం
- 50కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

11లో

# గ్యారెంటీ లేని పార్టీ.. కాంగ్రెస్

- ఐదేళ్లకోసారి వచ్చే టూరిస్టులను పక్కనబెట్టాలి
- కాంగ్రెస్ పార్టీని ప్రజలు సమాధి చేయాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- గులాబీమయమైన గ్రామాలు
- 11 గ్రామాల్లో విస్తృత ప్రచారం

3లో



నర్సంపేటరూరల్: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# ఎన్నికల బరిలో 102 మంది

- 24 మంది నామినేషన్ల ఉపసంహరణ
- వరంగల్, హనుమకొండ జిల్లాల్లో జాబితా ఖరారు
- తూర్పులో 29, పశ్చిమ 15, వర్ధన్నపేట 14, పరకాల 28, నర్సంపేట 16 మంది అభ్యర్థులు ఫైనల్

3